

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా




సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 214 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 30, జూన్ 2025 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



# దేశం లోపల దాడులు






డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్







దేశ ప్రజలను కన్నీరు పెట్టిస్తే దేనికి మంచిది

రాజ్యాంగానికి విరుద్ధంగా రాజకీయ పరిపాలనలు

లౌకికవాదంపై బహిరంగ కుట్రలు

సామాజిక వాదాన్ని, సమానత్వాన్ని నశింపజేస్తున్న రాజకీయ నాయకులు

సొంత ప్రజలపై ఆక్రోశాలు

దండయాత్రను తలపిస్తున్న దేశ గొడవలు

అంతర్గతంగా జరుగుతున్న దాడులతో పైశాచిక ఆనందం పొందుతున్న నాయకు లేవరు

ధనం చుట్టూ మనుషులు....అధికారం చుట్టూ నాయకులు

దేశాన్ని కుదిపేస్తున్న కుబేరులు

అధికార ఆధిపత్యంలో నిజాయితీకి చోటులేదు

పైసలున్నోడే గొప్పోడు.. పైసలేనోడు సామాన్యుడు

కులవ్యత్యాసాలపై కన్నెర్రజేస్తున్నది మతోన్మాదులే

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దేశంలో పెరిగిపోతున్న దాడులకు ముమ్మాటికి రాజకీయ అధికార పార్టీలదే బాధ్యతని డాక్టర్ బరిగెల శివ గుర్తుకుచేశారు. స్వతంత్ర భారతదేశంలో మానవులకు కలిగిన సమాన హక్కులను హరించి వేయడంలో ప్రభుత్వాలు గట్టిగా పట్టుబడుతున్నాయన్నారు. మానవ హక్కులన్నీ శాసించబడుతున్నాయన్నారు. ఒకప్పుడు కర్ర సాముతో బెదిరించిన మతోన్మాదులు నేడు కత్తులతో, మరణాయుధాలతో దాడి చేసే వరకు పగలను పెంచి పోషిస్తూ రాజకీయ పార్టీలు తమాషాలాడుతున్నారన్నారు. భారత రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన హక్కులలో 80 శాతాన్ని ప్రభుత్వాలు అణిచివేస్తున్నాయన్నారు. దానికి ప్రధాన కారణం భారతదేశంలో జరుగుతున్న ఎన్నికల నియమావళి సరిగా జరగకనే దేశంలో ఏకపక్ష ఆధిపత్యపోరు పెరిగిపోయి దాడులు జరుగుతున్నాయన్నారు. భారతదేశంలోని క్రైస్తవులను జాతీయ క్రైస్తవులుగా ఎందుకు చెప్పుకోవడం లేదంటూ క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయన్నారు. భారతదేశంలోని ముస్లింలపై జాతీయ ముస్లింలమని ఎందుకు చెప్పుకోవడం లేదంటూ ముస్లింలపై దాడులు

- మిగతా 2లో..

## తెలంగాణలో బీఆర్ఎస్ పోయింది కానీ అవినీతి మాత్రం పోలేదు: అమిత్ షా



నిజామాబాద్ లో పసుపు బోర్డు ప్రారంభించిన అమిత్ షా

ఢిల్లీకి ఏటీఎంలా తెలంగాణ అంటూ విమర్శలు

బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ మౌనమెందుకు? అంటూ ప్రశ్న

5

## నెల్లూరుకు సమీపంలో ఇండిగో విమానానికి ఇంజిన్ లో సమస్య

చెన్నై నుంచి హైదరాబాద్ బయల్దేరిన ఇండిగో విమానం

నెల్లూరు సమీపంలో గాల్లో ఉండగా ఇంజన్‌లో లోపం గుర్తింపు

వెంటనే అప్రమత్తమై విమానాన్ని వెనక్కి మళ్లించిన పైలట్

చెన్నై విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండింగ్

విమానంలోని 165 మంది ప్రయాణికులు, సిబ్బంది క్షేమం



4

## స్వేచ్ఛ ఆత్మహత్య కేసు... లొంగిపోయిన పూర్ణచందర్... 14 రోజుల రిమాండ్



వివరాలు 4లో

యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో నిందితుడు పూర్ణచందర్ అరెస్ట్

పూర్ణచందర్‌కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు

పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెల్లడించిన నిందితుడు

తన వెనుక ఓ రాజకీయ నేత ఉన్నారని కన్ఫెషన్ స్టేట్‌మెంట్‌లో వెల్లడి

పెళ్లి పేరుతో స్వేచ్ఛను మోసం చేసి, బెదిరించినట్లు అంగీకారం



## ఆదర్శ పాలనకు నీరాజనం

అభివృద్ధి కేంద్రంగా వర్ధన్నపేట పట్టణం

నియోజకవర్గ అభివృద్ధి కోసం విస్తృతంగా గాలిస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వంద పడకల ఆస్పత్రి మంజూరు చేయించారు

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి మొట్టమొదట శ్రీకారం చుడుతున్నారు

ఒకే ఒక్క మాటతో 100 ఎకరాలు అభివృద్ధికి కేటాయించిన తెట్టికుండ రైతులు : డాక్టర్ బరిగెల శివ

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా సామాన్యుడి ఆయుధంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

# దేశం 'లోపల' దాడులు

మొదటి పేజీ తరువాయి

జరుగుతున్నాయన్నారు.ఒక్క ఆర్డినెన్స్ తో(సవరణ) దేశ క్రైస్తవ దేశ ముస్లిం హక్కులు కల్పించడానికి అవకాశం ఉన్న భారత దేశంలో వేరే మతాలే లేకుండా చేయాలనే దుర్బుద్ధి, దురాశ మతవిద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు.

**లౌకికవాద దేశం (సెక్యులర్ కంట్రీ)**

భారతదేశ అత్యవసర సవరణ సమావేశం 1976లో జరగగా దేశంలో కొనసాగుతున్న వివక్షత దృష్ట్యా భారతదేశాన్ని లౌకికవాద దేశంగా చట్ట సవరణ చేయడం జరిగిందన్నారు.దానిని భారత రాజ్యాంగంలో పొందుపరుస్తూ పకడ్బందీగా సవరణ చేసి సామాన్యులకు రక్షణ కల్పించే విధంగా చట్ట సవరణ చేశారన్నారు.ముఖ్యంగా భారతదేశంలో మతాల మధ్య జరుగుతున్న విద్వేషాలను దృష్టిలో ఉంచుకొని లౌకిక భారత దేశంగా సవరణ చేసి కొనసాగిస్తున్నారన్నారు.భారతదేశంలో సెప్టెంబర్ 1925న ఆర్ఎస్ఎస్ స్థాపించబడిన నాటి నుండి బ్రిటిష్ సామ్రాజ్య స్థాపకుల పాలనకు అనుగుణంగా కొనసాగించబడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా మార్చి 1930లో ఉప్పు సత్యాగ్రహంలో ఆర్ఎస్ఎస్ పాల్గొనేది లేదని తేల్చి చెప్పిన హెడ్గెవార్ నాటి బ్రిటిష్ పాలకులకు భారతదేశానికి వ్యతిరేకంగా పూర్తి సహకారం అందించారన్నారు.డిసెంబర్ 1940లో బ్రిటిష్ వారి ఇంపీరియల్ సివిల్ గా ర్డ్స్ లో చేరి బ్రిటిష్ తొత్తుగా మారిన ఆర్ఎస్ఎస్ సంస్థభారత జాతీయులను నాటి బ్రిటిష్ పాలకులు ఏ విధంగా అనిచివేశారో ఏ విధంగా చిత్రహింసలు పెట్టారో ఏ విధంగా ప్రాణ నష్టం తలపెట్టారో అదేవిధమైనటువంటి ధోరణిని నేటికీ ప్రదర్శిస్తున్నారనడంలో అతియో శక్తి లేదన్నారు.ఆగస్టు 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనేది లేదని స్పష్టం చేసిన ఆర్ఎస్ఎస్ వాళ్ళ వాదాన్ని భారత స్వాతంత్ర పోరాటాలకు వ్యతిరేకంగా నిలిపిందన్న సంగతి గుర్తించాలన్నారు.15 ఆగస్టు 1947 భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక త్రివర్ణ పథకాన్ని జాతీయ జెండాను గౌరవించేది లేదంటూ తేల్చి చెప్పేసిన ఆర్ఎస్ఎస్ వాదం దేశం పట్ల ఎంత గొప్ప భావాన్ని లేవనెత్తుకుందో దేశ ప్రజలు ఇకనైనా గమనించాలన్నారు.భారతదేశ జాతిపితగా కొనియాడబడుతున్న మహాత్మా గాంధీని బహిరంగంగా కాల్చి చంపిన వ్యక్తి ఆర్ఎస్ఎస్ కార్యకర్త గాడ్సే అన్న సంగతిని దేశం ఇంకా మరిచిపోలేదన్నారు.ఫిబ్రవరి 1948 సంవత్సరంలో భారత దేశ చట్టాలకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న సంస్థగా ఆర్ఎస్ఎస్ గుర్తించి సంస్థపై నిషేధం విధించబడిందన్నారు.1949లో అప్పుడే మెరుగులు దిద్దుకుంటున్న భారత రాజ్యాంగాన్ని ఒప్పుకునేది లేదని మనుస్మృతిని మాత్రమే ఒప్పుకుంటామని,దానినే బలపరుస్తామని ఆర్ఎస్ఎస్ బహిరంగ ప్రకటన చేయడం దేశ రాజకీయాలను కలచివేసిందన్నారు భారత రాజ్యాంగాన్ని ఒక విధంగా చెప్పాలంటే ప్రమాదంలోనికి నెట్టు వేసే కుట్రలు చేసిందన్నారు.ఫిబ్రవరి 1951లో మహిళలకు సమాన హక్కులు కల్పించడం కోసం సమాన హక్కులు ప్రసాదించే హిందూ కోడ్ బిల్లును వ్యతిరేకిస్తూ నాడు దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ సంస్థ నిరసనలు తెలిపాయన్నారు.ఈ విధంగా చెప్పుకుంటూ పోతే నాటి బ్రిటిష్ పాలకులకు అనుగుణంగా వ్యవహరిస్తూ భారతదేశ మూలాలను దెబ్బకొట్టే విధంగా భారత రాజ్యాంగానికి వ్యతిరేకమైన కార్యక్రమాలు చేపడుతూ కార్యకలాపాలు చేపడుతూ.మనుస్మృతి ముసుగులో మానవులపై దాడులకు పూకుంటూ మహిళలకు రక్షణ లేకుండా చేస్తున్నారని నెపంతో 1976లో భారత దేశంలో లౌకికవాదం చాలా అవసరమని గుర్తించిన నాటి ప్రభుత్వం ఇండియా ఇస్ ఏ సెక్యులర్ కంట్రీ అనే నామకరణాన్ని అమన్మెంట్ చేస్తూ దేశ ప్రజలను మతసామరస్యతను కాపాడడం కోసం భారత రాజ్యాంగంలో లౌకికవాదం చేర్చ అమలుపరచారన్నారు.

**సామాజిక దేశం (ఈక్వాలిటీ ఆఫ్ నేషన్)..**

26 నవంబర్ 1949లో సమానత్వం, సామాజికత, అనే అంశాలు భారత రాజ్యాంగంలో చేర్చబడినాయన్నారు.ఆర్టికల్ 14 నుండి 18 వరకు క్రోడీకరించబడిన సారాంశాల దృష్ట్యా దేశ ప్రజలకు సామాజికత, సమానత్వం దక్కాలని రెండు అంశాలను భారత రాజ్యాంగంలో చేర్చి అమలుపరచగా 26 జనవరి 1950న అమల్లోనికి వచ్చిందన్నారు.1952 నుండి 2002 వరకు ఇంచుమించు 50 సంవత్సరాలు ఆర్ఎస్ఎస్ సంస్థ జాతీయ వాదాన్ని వ్యతిరేకిస్తూ త్రివర్ణ పతాకాన్ని వ్యతిరేకిస్తూ జాతీయ జెండా ఆవిష్కరణను పూర్తిగా వ్యతిరేకిస్తూ బహిష్కరించిందన్నారు.2002 నుండి 2025 వరకు జాతీయ వాదాన్ని ఎత్తుకొని జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆర్ఎస్ఎస్ సంస్థ కార్యాలయాల్లో ఆవిష్కరిస్తూ దేశాన్ని గౌరవిస్తున్నామంటూ ప్రభుత్వాలకు సాంకేతాలు ఇస్తుందన్నారు.వాస్తవానికి భారత రాజ్యాంగం సామాజికంగా సమానత్వంగా దేశ ప్రజలకు కల్పించిన హక్కులలో ఆర్టికల్ 14 దేశ ప్రజలకు న్యాయస్థానాల ముందు సమాన హక్కు, న్యాయస్థానాల ముందు సమాన రక్షణ అనే భావాలను, హక్కులగా కల్పిస్తూ ప్రతిబింబించిందన్నారు. ఆర్టికల్ 15 కులవ్యవస్థలను నిర్మూలించడంతోపాటు కులము, మతము, వంశము, జాతి, జన్మస్థలము,లాంటి వాటిపై ప్రభావాన్ని చూపిస్తూ కుల వ్యత్యాసాలు పూర్తిగా నిర్మూలించబడినాయన్నారు.ఆర్టికల్ 16 ప్రజా ఉద్యోగ ధర్మంలో ఉద్యోగులందరికీ సమాన హక్కులు కల్పించబడ్డాయన్నారు.ఆర్టికల్ 17 భారతదేశవ్యాప్తంగా అంటరానితనాన్ని నిర్మూలించి,రద్దు చేశారన్నారు.ఆర్టికల్ 18 రద్దు చేయబడిన సూత్రాలన్నీ భారత రాజ్యాంగంలోనికి తీసుకోబడి పురాతన హక్కులను సవరించి భారతదేశ ప్రజలకు సమాన హక్కులను సమాన సామాజిక హక్కులను కల్పించే విధంగా సమానత్వం, సామాజికత,1949లో భారత రాజ్యాంగంలో పొందుపరిచి నేటికీ కొనసాగిస్తున్నారన్నారు.

**జాతీయత(సర్వ మతాలకు సమాన హక్కు)..**

మతసామరస్యంలో ఐక్యపరమైన హక్కులు కల్పించడం కోసం రాజ్యాంగపరమైన ప్రాథమిక హక్కులను భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయులకు వారి వారి అంతరాత్మను సారంగా వారికి నచ్చిన మత ఆచరణను ప్రచారం చేసుకోవచ్చనే హక్కును కల్పించారన్నారు.ఆర్టికల్ 25(బి) ప్రకారం బహిరంగంగా తమ తమ వ్యక్తపరుచుకునే హక్కులను కల్పించారన్నారు.ఆర్టికల్ 25 (సి)ప్రకారం మతపరమైన ఆరాధన ఉత్సవాలు వారి భావాలను, వ్యక్తపరచుకునే, చెప్పుకునే హక్కులు కల్పించార న్నారు.ఆర్టికల్ 25 (డి)ప్రకారం ఇతరులకు(అన్య మతస్తులకు)తమ తమ విశ్వాసాల గురించి ప్రచారం చేసుకునే విధంగా హక్కులు కల్పించబడ్డాయన్నారు.స్వేచ్ఛకు విఘాతం కలిగించకుండా బలవంతపు మతమార్పిడులకు పాల్పడరాదని సూచించబడిందన్నారు.భారతదేశంలో ప్రభుత్వాలకు సంబంధం లేకుండా ప్రత్యేక సంస్థలుగా ఏర్పడిన వ్యవస్థలు, సంస్థలు, భారతదేశ రాజ్యాంగానికి విరుద్ధంగా భారతదేశ న్యాయస్థానాలకు విరుద్ధంగా భారతదేశ చట్టాలకు విరుద్ధంగా,మతపరమైన కులపరమైన, జాతిపరమైన, వంశపరమైన, దాడులను కొనసాగిస్తూ దేశ ప్రగతిని, దేశ పురోగతిని పూర్తిగా దెబ్బతీస్తూ రాజకీయ పార్టీల భవితత్వాన్ని పూర్తిగా అంధకారంలోనికి నెట్టివేస్తున్నారన్నారు.ఒకే దేశము ఒకే కులము ఒకే సమాధి అనే నినాదాన్ని బలపరచాలని స్వరమెత్తిన ఆర్ఎస్ఎస్ సంస్థ దేశవ్యాప్తంగా మూడు శాతం ఉన్న పురోహితుల స్థానంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సమాన హక్కులు కల్పించే విధంగా కొత్త చట్టాన్ని నిర్మించి దేశవ్యాప్తంగా అన్ని దేవాలయాలలో అర్చకులుగా పనిచేసే హక్కు ప్రతి ఒక్క కులస్తునికి, మతస్థునికి కల్పించాలని తద్వారా దేశవ్యాప్తంగా ఒకే కులం అనే నినాదం స్వేచ్ఛగా బలపడుతుందన్నారు. భారతదేశంలో నేటి రాజకీయాలను పరిశీలిస్తుండగా ప్రైవేట్ సంస్థలు నిర్వహిస్తున్న దాడులలో భాగంగా నిజమైన నిత్కార్షైన హిందువులకు కూడా భారతదేశంలో జీవించే హక్కులు లేకుండా పరిపరి విధాలుగా వాళ్లపై కూడా దాడులు చేయబడుతున్నాయన్నారు. బయట దేశస్తులు భారతీయులమని చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారేమోగాని భారత దేశంలోని ప్రజలు మేము భారతీయులమని గర్వంగా చెప్పుకోగలరని అందులో ఎలాంటి సందేహం లేదన్నారు.రాజకీయ లబ్ధి కోసం జాతీయ భావాన్ని వాడుకోవద్దని జాతీయవాదం అనేది 150 కోట్ల ప్రజలకు సొంతం అన్నారు.రాజకీయాలను రాజకీయాలుగా కొనసాగించుకుంటూ, పాలించుకుంటూ ప్రజల మెప్పు పొందుకోవడం కోసం దేశంలోపల జరుగుతున్న దాడులను నియంత్రించి ముందుగా దేశ ప్రజలందరికీ రక్షణ కల్పించే బాధ్యతలు పాలకులు చేపట్టాలన్నారు.దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పించే చట్టాలను మార్చే విధంగా ప్రభుత్వాలు కుట్రలు పన్నితే దేశ ప్రజలు ప్రభుత్వాలను మార్చే పనిలో ఉంటారని ఎంతటి రాజకీయ నాయకుడైన గుర్తుంచుకోవాలన్నారు.

# ఆదర్శ పాలనకు నీరాజనం

**అభివృద్ధి కేంద్రంగా వర్ధన్నపేట పట్టణం**
**నియోజకవర్గ అభివృద్ధి కోసం విస్తృతంగా గాలిస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**
**వంద పడకల ఆస్పత్రి మంజూరు చేయించారు**
**ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి మొట్టమొదట శ్రీకారం చుడుతున్నారు**
**ఒకే ఒక్క మాటతో 100 ఎకరాలు అభివృద్ధికి కేటాయించిన తెట్టికుండ రైతులు : డాక్టర్ బరిగెల శివ**



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

రైతులు ప్రభుత్వానికి ఇచ్చిన భూమిలో రాజులా మెరిసిపోయే అభివృద్ధి చేసి చూపిస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విశ్రాంత ఐపీఎస్ ఆఫీసర్ శపథం చేశారు.ఒక్క మాటతో తన పైనున్న గౌరవంతో ప్రభుత్వం కేటాయించిన సొమ్ముకు 100 ఎకరాల భూమిని దానం చేసిన తెట్టికుండా రైతులను మనస్ఫూర్తిగా అభినందించారు.ప్రత్యేక సందర్భంలో ఆదివారం సాయంత్రం జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి జై భీమ్ సంస్థల మహనీయుల చిత్రపటాన్ని బహుకరించి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ బరిగల శివ స్పందిస్తూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు 40 ఏండ్లుగా చేసిన వృత్తిపరమైన ప్రజాసేవే నేడు రాజకీయమైన ప్రజాసేవగా మార్చుకొని ప్రజల మధ్యలో జీవిస్తూ ప్రజాసేవకు కట్టుబడి పని చేస్తున్నారన్నారు.ప్రజా సేవలో ఆశించిన ఫలితాలను రాబట్టడం కోసం వర్ధన్నపేట మండల కేంద్రాన్ని ప్రధానంగా చేసుకొని 100 ఎకరాల అసైన్డ్ భూమిని ఒక్క మాటతో రైతుల వద్ద నుండి అభివృద్ధి కోసం సేకరించిన తీరు అద్భుతమని కితాభిచ్చారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై అత్యంత గౌరవంతో రైతులు భూములు ఇవ్వడానికి ముందుకు రావడం గొప్పతనం అన్నారు.అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలంటే రైతులు ప్రజాపాలనలకు సహకరించి తీరాలని అందులో భాగంగానే 100 ఎకరాల భూమిలో వంద పడకల గది పేద ప్రజల కొరకు ఆస్పత్రి నిర్మించడమే కాకుండా 20 ఎకరాల భూమిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టి వర్ధన్నపేట నియోజకవర్గం పేద విద్యార్థులకు ఉన్నతమైన, నాణ్యమైన పాఠశాల విద్యను అందించడం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గం మొత్తంలో నేడు చేపట్టబోయే 100 ఎకరాల భూమిలో తలపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గాన్ని మొత్తం ప్రభావితం చేయగలరని అభినందించారు.రాష్ట్రంలో మొట్టమొదట ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన శ్రీకారం చుడుతున్నది వర్ధన్నపేట నియోజకవర్గమేనని ఎమ్మెల్యేను కొనియాడారు.ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టడంలో కార్యకర్తలను కాపాడుకోవడంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవను చూపిస్తుండడం తన అనుభవానికి నిదర్శనం అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పనిచేసి ప్రజల మన్ననలను పొందుకోవడం కోసం తీవ్రంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం తన గొప్పతనం అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా స్థాపించబడిన విద్యా కమిషన్ పాఠశాలల పురోగతిని ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం రూపంలో ఆకాశమే హద్దుగా విద్యా ప్రమాణాలను పెంచుతుందన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గం అభివృద్ధికి ఆదర్శంగా నిలవాలని స్థానిక ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ప్రజా ప్రజాక్షేత్రంలో రారాజుగా వెలగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ కూటమి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్‌గా మద్దిశెట్టి



**హైద్రాబాద్, జై భీమ్ న్యూస్**

ఎన్సీపీ పార్టీ అధిష్ఠానం న్యూ ఢిల్లీ కార్యాలయం నుండి మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ పార్టీ అధ్యక్షులు అజిత్ దాదా నుండి ఎన్సీపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలుకి ఫోన్ ద్వారా త్వరలో జరగనున్న పంచాయితీ, ఎంపీటీసీ మరియు జడ్పిటిసి ఎన్నికలలో పార్టీ తరపున లితెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జ్ గా నియమిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే నియామక పత్రాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. ఈ భాద్యతలు నాకు ఇచ్చిన ఎన్సీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు మహారాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ దాదాకి, పార్లిమెంటరీ ఉమెన్స్ ఎంపవర్మెంట్ కమిటీ సభ్యురాలు, ఎంపీ లిసునైత్ర పవార్ కి, ఎన్సీపీ పార్టీ యూత్ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మకి, ఎన్సీపీ యూత్ నేషనల్ జనరల్ సెక్రటరీ యశ్ పవార్ కి, పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మద్దిశెట్టి సామేలు, ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి.

# ఇంటిగ్రేటెడ్ స్కూలుకు అడ్డుకోవడం సిగ్గుచేటు



**కె.యూ విద్యార్థి సంఘాలు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను అడ్డుకోవడం సిగ్గుచేటని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు అన్నారు. శనివారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసుకున్న విద్యార్థి సంఘాల సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు డా.సయ్యద్ వలి ఉల్లాఖాద్రి (ఏ.ఐ.వై.ఫ్) దుర్గం సారయ్య (పి.డి.ఎస్.యూ) గుగులోతు రాజు నాయక్(గిరిజన శక్తి) మెడ రంజిత్ (టి.జి.వి.పి) మట్టెడ కుమార్ (పరిశోధక నాయకులు) కన్నం సునీల్ (టి.ఎస్.పి) దుప్పటి కిషోర్ కడాపాక రాజేందర్, బొట్ల మనోహర్ (బి.యస్.ఫ్) హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్య అందాలని మంచి ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభించాలని నిర్ణయం చేసింది దానిలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ప్రారంభించడానికి యూనివర్సిటీని సంప్రదిస్తే యూనివర్సిటీ అధికారులు పోలీస్ క్యాంపు ని తీసేసి ఆ క్యాంపు స్థలాన్ని కేటాయించారని ఈ నిర్ణయాన్ని అన్ని ప్రజాస్వామ్య విద్యార్థి సంఘాలు స్వాగతించాయని కానీ కొన్ని విద్యార్థి సంఘాలు సొంత రాజకీయ ఎజెండా తో కుట్రలతో దీన్ని అడ్డుకోవాలని చుస్తున్నారని దానిని తీవ్రంగా ఖండిస్తున్నామని అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వస్తే పేద మధ్య తరగతి విద్యార్థులకు విద్య అందుతుందని నగరంలో మంచి వాతావరణంలో విద్య అందే అవకాశముంటుందని యూనివర్సిటీ పరిధిలో పెడితే రోడ్డు రవాణా సౌకర్యాలు కూడా అనుకూలంగా ఉంటుందని కావున వెంటనే స్కూలు ప్రారంభించి నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాము. అదే విధంగా కొందరు కావలసికొని కుట్రలు చేసి అడ్డుకోవాలని చూస్తున్నారని వారి ప్రయత్నాలు ఫలించవని ప్రభుత్వం స్కూలు నిర్మాణం చేపట్టి స్కూల్ ప్రారంభించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పి.డి. యస్.యూ హన్మకొండ జిల్లా అధ్యక్షులు వంశీ, కృష్ణ, సౌరవ్, రాహుల్, వర్ధన్, శివ రెడ్డి, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషకు వెలుగు దివ్వె

ఆయన తెలుగు సాహిత్యంలో బహుముఖీన ప్రతిభా సంపన్నులు, వివిధ సాహితీ ప్రక్రియల్లో అందెవేసిన చేయి. ఆయన ఉత్తమ తెలుగు ఆచార్యులు, పరిశోధకులు, పర్యవేక్షకులు, పరిపాలనదక్షులు, నిఘంటుకారులు. సప్రమాణంగా, సాధికారికంగా, సోదాహరణంగా, నిర్దిష్టంగా, నిర్దుష్టంగా రచించడం ఆయన సొంతం, ప్రత్యేకత కూడా. ఆంధ్ర యూనివర్శిటీ, నాగార్జున విశ్వవిద్యాలయాల్లో తెలుగు ఆచార్యులుగానేకాక వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. అంతేకాక హైదరాబాదులో ఆవిర్భవించిన తెలుగు విజ్ఞాన పీఠం డైరెక్టరు (1985)గా, తెలుగు విశ్వవిద్యాలయం మొట్టమొదటి ఉపాధ్యక్షులు (1986–88)గా విశ్వవిద్యాలయానికి దిశానిర్దేశం చేశారు. ఆయనే పుట్టపర్తి సాయిబాబాచే తెలుగు పండితుడు అని ప్రశంసలు అందుకున్న ఆచార్య తూమాటి దొణప్ప.

ఆచార్య దొణప్ప తెలుగు సాహితీ విజ్ఞాన గని. ఆయన బహుభాషా పండితులు– తెలుగు, ఇంగ్లీషు, కన్నడం, సంస్కృతం భాషల్లో నిష్ణాతులు. ఆయన కలంనుండి తెలుగు, ఇంగ్లీషు భాషల్లో రచనా స్రవంతి జాలువారింది. ఆయన సాహితీ ప్రస్థానం తరగతి గదిలోనూ, పత్రికా రంగంలోనూ, ఆకాశవాణి ప్రసంగాలుగానూ ముప్పేటలుగా సాగింది. ఆయన గ్రంథిక భాషావాది, ఆచరణశీలి కూడా. ఆయన రచనల్లో అరసున్న (c), బండిర అదే శకట రేఫం సాక్షాత్కరిస్తాయి. రచనా ప్రవాహంలో సాగిపోతాయి. అంతేకాక నామవాచకాలు, క్రియారూపాలు కూడా గ్రాంథికాన్నే తలపిస్తాయి. పరిశోధన కూడా కవితాత్మకంగా సాగిపోతుంది. ఎడనెడ వాక్యం ప్రాసాత్మకంగా కూడా సాగిపోతుంది. తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన సాహితీ వేత్తలు ప్రతితరంలోనూ శతాధికంగానే ఉన్నారు. ఆయన శత జయంతి వేడుకలు జరిపి, ఆయన సేవలను స్మరించి, నివాళులు అర్పిస్తోంది తెలుగు సాహితీ జగత్తు. అందుకు మనమందరం సంతోషించాలి, గర్వించాలి.

ఈ నేపథ్యంలోనే ఆచార్య తూమాటి దొణప్ప శత జయంతి వేడుకల ప్రారంభానికి హైదరాబాదు వేదిక అవుతోంది. ఆచార్య దొణప్ప శిష్యులు, ఆయన సహోద్యోగులు, ఆయన కుటుంబ సభ్యుల సహకారంతో ఆచార్య తూమాటి దొణప్ప శత జయంతి కమిటి ఏర్పాటయింది. ఆయన శత జయంతి ఉత్సవాలు 'శత జయంతి కమిటి', తెలుగు విశ్వవిద్యాలయం సంయుక్త సహకారంతో జులై ఒకటిన ప్రారంభమవుతాయి. ఆనాడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం (నాంపల్లి, హైదరాబాదు)లో సభ జరుగుతోంది. ఆచార్య తూమాటి దొణప్ప వ్యాస భారతి అనే సంపుటాన్ని ఆవిష్కరించడమవుతుంది. అందులో ఆయన రచించిన వ్యాసాలు 11 ఉన్నాయి. ఇందులో ఆయన అముద్రిత రచనలు చోటుచేసుకున్నాయి. ఈ విధంగా దొణప్పను స్మరించి, అక్షర నివాళులు అర్పించడమవుతుంది.

ఆచార్య తూమాటి దొణప్ప శత జయంతి వేడుకులు సంవత్సరం పొడుగునా (జులై 2025 నుండి జులై 2026 వరకు) జరపాలని కమిటీ నిశ్చయించింది. అంటే 2025 జులై 1నాడు ప్రారంభించి, వచ్చే సంవత్సరం 2026 జులై 1 వరకు జరుగుతాయి. ఈ సంవత్సరమంతా ఆయనను గుర్తు చేసుకుంటూ, దేశంలోని విశ్వవిద్యాలయాల్లోని తెలుగు శాఖల్లో ఆయనపై సదస్సులు నిర్వహించడమవుతుంది. ఇప్పటికే సుమారు 11 విశ్వవిద్యాలయాలు ముందుకు వచ్చాయి. దొణప్ప సప్రమాణంగా, సాధికారికంగా, సోదాహరణంగా 8 పరిశోధన గ్రంథాలను ప్రచురించారు. అవి– 1. ఆంధ్ర సంస్థానములు–సాహిత్య పోషణము (1989), ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి పొందిన గ్రంథం, 2. భాషా చారిత్రక వ్యాసావళి, 3. తెలుగులో కొత్త వెలుగులు (1972), 4. జానపద కళాసంపద, 5. తెలుగు హరికథా సర్వస్వం, 6. తెలుగు వైకృత పదనిరూపణము, 7. ఆకాశ భారతి, 8. బాలల శబ్దరత్నాకరం. అంతేకాక 1. తెలుగు వ్యుత్పత్తి పదకోశం, 2. త్రివేణి, 3. మాండలిక వృత్తిపదకోశం, 4. అన్వేషణ పత్రిక (నాగార్జున విశ్వవిద్యాలయం), 5. (Mrxuqdl ri Whlxjx Vwxglhv +Sxeolvkhg e| Whlxjx Xqlyhuvlw|,/ మొదలైన గ్రంథాలకు సంపాదకులుగా వ్యవహరించారు. అయితే తెలుగు సాహితీ లోకానికి అందని సుమారు మూడు వేల పుటల లిఖితప్రతులు, టైపుప్రతులు ఉన్నాయని ఆయన కుమారుడు సుధాకర్ తెలిపారు. వాటిని సాకల్యంగా పరిశీలించి, పాఠక లోకానికి అందించాలనే దృఢ సంకల్పంతో ఉంది కమిటీ.

ప్రస్తుతానికి ఆచార్య తూమాటి దొణప్ప- వ్యాసభారతి అనే సంపుటం వెలుగు చూస్తోంది. ఇంకా కొన్ని గ్రంథాలు ప్రచురణకు రూపు దిద్దుకుంటున్నాయి, ముస్తాబు అవుతున్నాయి. 'పూవు పుట్టగనే పరిమళిస్తుంది' అనే సూక్తి ఆయనకు అక్షరాలా వర్తిస్తుంది. ఆయన బాల్యం చదువు సంధ్యలతోపాటు ఆశుకవిత్వ గానం, నాటకాల్లో నటించడం, కథలు రాసి ప్రచురించడం అనే త్రివేణిలా భాసించింది. ఆయన జీవితం ప్రధానంగా రాకట్ల, వజ్రకరూరు, ఉరవకొండ, అనంతపురం, విశాఖపట్నం, పుణె, గుంటూరు, హైదరాబాదు అనే ఎనిమిది ప్రాంతాల్లో వెల్లివిరిసింది. తూమాటి దొణప్పను బాల్యంలో దొణ తిమ్మారాయ చౌదరి అని పిలిచారు. ఆ తరువాత తూమాటి దొణప్పగా స్థిరపడింది. అనంతపురం జిల్లా, రాకట్ల గ్రామంలో జులై 1, 1926లో జన్మించారు. తూమాటి సంజీవప్ప, తిమ్మక్క దంపతుల పది మంది సంతానంలో దొణప్ప ఎనిమిదో సంతానం. బాల్యంలోనే తాత గారైన తూమాటి భీమప్ప దగ్గర సంస్కృతం అభ్యసించారు. విద్యార్థి దశలోనే ఆశుకవిత్వం చెప్పారు. నాటకాల్లో నటించారు. సృజనాత్మక రచనలు వెలువరించారు. ఆయన రాకట్లలో ప్రాథమిక విద్య (1931 –38), వజ్రకరూరులో మాధ్యమిక విద్య (1939– 42) అభ్యసించారు, విద్యార్థిగా నాటకాల్లో పాత్రలు ధరించి, బహుమతులు కూడా స్వీకరించారు. ఉరవకొండలో మాధ్యమికోన్నత పాఠశాల విద్య (1943–48) ను గడించారు.

1946లో ఎస్.ఎస్.ఎల్.సి. ఉత్తీర్ణుడయ్యారు. ఎనిమిదవ తరగతిలో ఉండగానే కథలు రాసి పత్రికలలో ప్రచురించారు, అంతేకాక ఆశుకవిత్వం చెప్పడం ప్రారంభించారు. అనంతపురంలో దత్తమండల కళాశాలలో ఇంటర్మీడియెట్ (1946– 48) విద్యనభ్యసించారు. ఆ పిమ్మట విశాఖపట్నంలో 1949%–%, 1952 మధ్యలో బి.ఎ. ఆనర్స్, 1953లో ఎం.ఎ. ఆనర్సులో బంగారు పతకం పొందారు. అదే విశ్వవిద్యాలయంలో పరిశోధన చేసి, తెలుగులో వైకృత పదాలు అనే అంశంపై సిద్ధాంత గ్రంథం సమర్పించి, 1966లో పిహెచ్.డి. పట్టా పొందారు. దొణప్ప ఆంధ్ర యూనివర్శిటీ తెలుగు శాఖలో ఉపన్యాసకులుగా 1958లో చేరారు. అంతేకాక తెలుగు వ్యుత్పత్తి పదకోశంలో 1970 నుండి 76 వరకు పని చేశారు. ఆ పిమ్మట ఆయన గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయానికి మారారు.

అక్కడ తెలుగు శాఖాధిపతిగా, కళాశాల ప్రిన్సిపాల్ (1983– 85)గా, ఆ యూనివర్సిటీ రిజిస్ట్రారుగా పదవులు నిర్వహించారు. ఆ తర్వాత ఆయన ఉద్యోగ ప్రస్థానం హైదరాబాదుకు మారింది. అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 1985లో స్థాపించిన తెలుగు విజ్ఞాన పీఠానికి ప్రత్యేక అధికారిగా నియమితులయ్యారు. ఆ పిమ్మట 1986 జనవరి 8వ తేదీన తెలుగు విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడిగా చేశారు. విశ్వవిద్యాలయ దిశానిర్దేశానికి కృషిచేశారు. ఆ తరువాత అధికార భాషా సంఘ అధ్యక్షులుగా పనిచేశారు. దొణప్పకు 1953 ఆగస్టు 29వ తేదీన గోవిందమ్మతో వివాహం జరిగింది. ఈ దంపతులకు ముగ్గురు సంతానం. సుధాకర్ అనే కుమారుడు, అనురాధ, సునీత అనే కుమార్తెలు. ఆచార్య దొణప్ప 6 సెప్టెంబరు 1996 తేదీన పరమపదించారు. తూమాటి మృదుస్వభావి, శాంతచిత్తులు, అయితే చాలా గంభీరంగా కనిపిస్తారు. ఆయన గంభీరంగా పాఠం చెప్పినా కానీ మధ్యలో సున్నితంగా చెణుకులు, విసుర్లు విసురుతుంటారు. ఆయన వద్ద చదివిన శిష్యులు ప్రశిష్యులు సమున్నత పదవులను కూడా అధిరోహించారు.

# కామారెడ్డి డిక్లరేషన్ బీసీలకు 42శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలి

**స్థానిక ఎన్నికల కంటే ముందు రిజర్వేషన్ అమలు కాని యెడల కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బీసీ బలగం ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు**

**వరిపల్లి అనిల్ కుమార్**



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

తెలంగాణలో బీసీ వర్గాల హక్కులను రక్షించడానికి రాష్ట్రంలోని ప్రతి ఒక్క బీసీ ముందుకు రావాలని సోషల్ జస్టిస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షుడు వరిపల్లి అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామని అధికారికంగా హామీ ఇచ్చింది ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికే 18 నెలలు గడిచిపోయింది అని మరియు బీసీల రిజర్వేషన్ అమలు అయ్యాకనే రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు కంటే ముందే కామారెడ్డి డిక్లరేషన్ హామీని కచ్చితంగా అమలు చేయాలి. చేయని యెడల బీసీ ప్రజలు రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే స్థానిక ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు స్వయంగా బరిలోకి దిగుతారు అని స్పష్టంచేశారు. బీసీ వర్గాల రిజర్వేషన్ పై నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరించారు. సామాజిక న్యాయం కోసం బీసీ వర్గాలు ఎప్పుడూ వెనక్కి తగ్గవు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోతే రాష్ట్రంలో మరో బీసీ ఉద్యమం పుట్టుకొస్తుంది మరియు ఇది కేవలం ఒక వ్యక్తి మాట కాదు ు కోట్లాది బీసీ వర్గాల ఆశ. రాష్ట్రంలోని అన్ని బీసీ వర్గాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలి అని అనిల్ కుమార్ పిలుపునిచ్చారు.

# ఖర్గే రాకను ఘనంగా స్వాగతించాలి

**ముఖ్యనాయకులకు ఎమ్మెల్యే నాయిని దిశా నిర్దేశం**






హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని జిల్లా కాంగ్రెస్ భవన్ లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి హాజరైన పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతు జులై 4వ తారీఖున ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే గారు హైదరాబాద్ వస్తున్నారని వారిని ఘనంగా స్వాగతించాలని, మన నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అందరు తరలి వెళ్లాలని ఇందుకుగాను తగిన ఏర్పాట్లలో ఉండాలని ముఖ్య నాయకులందరికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో పాటు డీసీసీ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి స్వర్ణ, నియోజకవర్గ కార్పొరేటర్లు డివిజన్ ప్రెసిడెంట్లు ముఖ్య నాయకులు హాజరైయ్యారు.

# భేరుండా మాత అవతారంలో భద్రకాళి అమ్మవారు భక్తులకు దర్శనం

వరంగల్, జై భీమ్ న్యూస్



కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమైన నిత్యాహ్నికం, క్షీరాన్న నివేదన నీరాజన మంత్ర పుష్పములతో ముగిసింది. ఆలయ ప్రధానార్ధకులు శ్రీభద్రకాళి శేషు శాకంభరి ఉత్సవ నిర్వహణలోని నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారి దశ మహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి, షోడశీ క్రమాని అనుసరించి ఉదయం కురుకుల్ల గా, సాయంకాలం భేరుండా గాను అమ్మవారిని అలంకరించి నవరాత్ర విశేష పూజలు నిర్వహించారు. కురుకుల్లా మాత కాటుకలాంటి నల్లని చీకటి వర్ణముతో నుండి సముద్రమునందు మణిమయమైన నౌకాయానము అతిశీఘ్రముగా జరుపుచూ ప్రారబ్ధవశమున సంసార సాగరమునందు కొట్టుమిట్టాడుతున్న జీవులను తన నౌకయందు ఎక్కించుకొని దరిచేర్చును. భేరుండా మాత భక్తుల పాపములను శమింపజేయునని ఆలయ ప్రధానార్ధకులు బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఆదివారం కూడా కావడంతో దేవస్థానమునకు అమ్మవారి దర్శనమునకు భక్తులు పోటెత్తారు. ఆలయ ధర్మకర్తలు బింగి సతీష్, గాండ్ల స్రవంతి, జారతి వెంకటేశ్వర్లు, చైర్మన్ డా. శివసుబ్రహ్మణ్యమ్ మరియు ఈఓ శేషభారతి లు భక్తులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఆదివారం ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ తోట పవన్ తదితరులున్నారు. అనంతరం వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి – గజానన్ దంపతులు తదితరులున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన పోలీసులు



ఏటూరు నాగారం, జై భీమ్ న్యూస్

జాతీయ రహదారి పక్కన ముళ్లపొదల తొలగింపు హెల్మెట్ తప్పనిసరి అంటూ ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్సై రాజకుమార్ రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో, వాహనదారుల భద్రత కోసం ఏటూరు నాగారం పోలీసులు ముందంజ వేశారు. ఎస్ఐ ఎన్. రాజకుమార్ నేతృత్వంలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఏటూరు నాగారం నుండి ముళ్లకట్ట బ్రిడ్జి వరకు జాతీయ రహదారి పక్కన పెరిగి ఉన్న ముళ్లపొదలను జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ "జాతీయ రహదారిపై వాహనదారులకు వీక్షణానికి అంతరాయం కలిగించే విధంగా ముళ్లపొదలు పెరిగి ఉన్నాయి. ఇవి రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారులకు ప్రమాదకరంగా మారుతున్నాయి. గతంలో జరిగిన కొన్ని ప్రమాదాల తర్వాత సమస్యను గుర్తించి వెంటనే చర్యలు ప్రారంభించాం," అని తెలిపారు. ఈ చర్యలు కేవలం శుభ్రత కోసమే కాక, ప్రమాద నివారణ లక్ష్యంతో చేపట్టినవని ఆయన స్పష్టం చేశారు. ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరం ఎంతో ఉందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాబాజీ, కానిస్టేబుళ్లు సుధాకర్, గోపి, విక్రమ్ లు పాల్గొన్నారు.

# పర్వతగిరిలో ఫెర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీసులు

**సుమారు మూడు లక్షల 50 వేల విలువగల కాలం చెల్లిన పురుగుల మందులు విత్తనాలు లభ్యం**



వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పర్వతగిరి మండల కేంద్రం లో వెర్టిలైజర్స్ షాప్స్ ని పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో పార్వతిపురం మండలంలోని సోమారం, గుంటూరు పల్లెలోని శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ లో కాలం చెల్లిన పురుగుల మందులు, విత్తనాలు సుమారు మూడు లక్షల 50 వేల రూపాయల విలువగల శ్రీ లభ్యమైనట్లు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్సై బి ప్రవీణ్, ఎల్ సురేష్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ పోయింది కానీ అవినీతి మాత్రం పోలేదు: అమిత్ షా

**నిజామాబాద్ లో పసుపు బోర్డు ప్రారంభించిన అమిత్ షా**
**ఢిల్లీకి ఏటీఎంలా తెలంగాణ అంటూ విమర్శలు**
**బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ మౌనమెందుకు? అంటూ ప్రశ్న**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

"తెలంగాణలో బీఆర్ఎస్ పోయింది కానీ, అవినీతి మాత్రం పోలేదు. అధికారం మారింది, కానీ దోపిడీ తీరు మారలేదు!".. ఇది నిజామాబాద్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన ఘాటైన వ్యాఖ్య. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, తెలంగాణను ఢిల్లీ పెద్దల ఏటీఎంగా మార్చిందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిజామాబాద్ రైతుల దశాబ్దాల కలను సాకారం చేస్తూ, ఆదివారం జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సమ్మేళనంలో ప్రసంగించిన అమిత్ షా, రైతులకు శుభవార్త చెబుతూనే, విపక్షాలపై రాజకీయ అస్త్రాలు సంధించారు. అదే వేదికపై నుంచి దేశంలోని నక్సలైట్లకు అంతిమ హెచ్చరిక జారీ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు. "ధరణి పోర్టల్, కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం వేల కోట్ల అవినీతికి పాల్పడింది. మరి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ అవినీతిపై ఎందుకు విచారణ జరపడం లేదు? ఎందుకంటే, వాళ్లూ వీళ్లూ దొందూ దొందే. బీఆర్ఎస్ అవినీతిని కాంగ్రెస్ కప్పిపుచ్చుతోంది. తెలంగాణ సొమ్మును ఢిల్లీకి తరలించే ఏటీఎంగా రేవంత్ రెడ్డి సర్కార్ పనిచేస్తోంది" అని ఆయన ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ పాలన పోయి, ఇప్పుడు ఢిల్లీ కుటుంబ పాలన మొదలైందని ఎద్దేవా చేశారు. నక్సలిజంపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని అమిత్ షా స్పష్టం చేశారు. "ఇక సమయం లేదు. 2026 మార్చి 30 నాటికి దేశంలో నక్సలిజం అనే పదాన్ని భూస్థాపితం చేసి తీరుతాం. ఇది మోదీ గ్యారెంటీ" అని ఆయన ప్రకటించారు. "తుపాకులు పక్కనపెట్టి, హత్యలు ఆపి జనజీవన స్రవంతిలో కలవండి. లేదంటే, కఠిన చర్యలు తప్పవు" అని నక్సలైట్లకు తీవ్ర హెచ్చరికలు పంపారు. ఉగ్రవాదాన్ని ఎలాగైతే అణచివేశామో, నక్సలిజాన్ని కూడా కూకటివేళ్లతో పెకిలిస్తామని ఆయన పునరుద్ఘాటించారు. 40 ఏళ్ల నిజామాబాద్ రైతుల పోరాటానికి ప్రధాని మోదీ ప్రభుత్వం ముగింపు పలికిందని అమిత్ షా అన్నారు. ఎంపీగా గెలిస్తే పసుపు బోర్డు తెస్తానని హామీ ఇచ్చిన ధర్మపురి అర్వింద్, మాట నిలబెట్టుకున్నారని ప్రశంసించారు. "మోదీ ఏది చెబితే అది చేస్తారు. ఈ బోర్డుతో పాటు, భారత్ ఆర్గానిక్, భారత్ ఎక్స్‌పోర్ట్ సంస్థలను కూడా ఇక్కడే ఏర్పాటు చేస్తున్నాం. ఇకపై నిజామాబాద్ పసుపు ప్రపంచవ్యాప్తంగా తన ఖ్యాతిని చాటుతుంది. రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది" అని ఆయన భరోసా ఇచ్చారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ కమిషనర్, ట్రాన్స్కో సిఎండిలు





వరంగల్, జై భీమ్ న్యూస్

శ్రీ భద్రకాళి దేవాలయాన్ని వరంగల్ మున్సిపల్ కమీషనర్ చాహత్ బాజ్పాయి, ట్రాన్స్కో సి.ఎం.డి వరుణ్ రెడ్డి దంపతులు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయ చైర్మన్ డా. బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు నార్ల సుగుణ, గాండ్ల స్రవంతి, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్, ఈఓ శేషుభారతి, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో ప్రముఖులకు ప్రధానార్చకులు శ్రీభద్రకాళి శేషు ఆధ్వర్యవమున మహదాశీర్వచనం నిర్వహించి స్థలపురాణం వివరించారు. ఆలయ చైర్మన్, ధర్మకర్తలు, ఈఓ ప్రముఖులకు శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

## నెల్లూరుకు సమీపంలో ఇండిగో విమానానికి ఇంజిన్ లో సమస్య

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

చెన్నై నుంచి హైదరాబాద్‌కు బయల్దేరిన ఇండిగో విమానానికి పెను ప్రమాదం తృటిలో తప్పింది. విమానం గాల్లో ఉండగానే ఇంజన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో, పైలట్ అప్రమత్తమై విమానాన్ని సురక్షితంగా వెనక్కి మళ్లించి చెన్నైలో ల్యాండ్ చేశారు. ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురైనప్పటికీ, అందరూ క్షేమంగా బయటపడటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం 159 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో ఆదివారం మధ్యాహ్నం 3:40 గంటలకు చెన్నై నుంచి హైదరాబాద్‌కు బయల్దేరింది. ప్రయాణం సజావుగా సాగుతున్న క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు సమీపంలోకి రాగానే విమానం ఇంజన్‌లో సమస్య ఉన్నట్లు పైలట్ గుర్తించారు. ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే పరిస్థితిని చెన్నై ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) అధికారులకు తెలియజేశారు. ఏటీసీ అధికారుల సూచనలతో విమానాన్ని అత్యవసరంగా వెనక్కి మళ్లించాలని పైలట్ నిర్ణయించారు. దీంతో చెన్నై విమానాశ్రయ అధికారులు అప్రమత్తమై, అత్యవసర ల్యాండింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పైలట్ తన చాకచక్యంతో విమానాన్ని ఎలాంటి ఇబ్బంది లేకుండా చెన్నైలో సురక్షితంగా కిందికి దించారు. విమానంలోని ప్రయాణికులు, సిబ్బంది సహా మొత్తం 165 మంది సురక్షితంగా బయటపడ్డారు. ప్రయాణికులను హైదరాబాద్ పంపించేందుకు ఇండిగో సంస్థ వెంటనే ప్రత్యామ్నాయ విమానాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పైలట్ సకాలంలో స్పందించి సరైన నిర్ణయం తీసుకోవడంతో పెను ప్రమాదం తప్పిందని అందరూ ప్రశంసిస్తున్నారు.

## స్వేచ్ఛ ఆత్మహత్య కేసు... లొంగిపోయిన పూర్ణచందర్... 14 రోజుల రిమాండ్

**యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో నిందితుడు పూర్ణచందర్ అరెస్ట్**
**పూర్ణచందర్‌కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన కోర్టు**
**పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెల్లడించిన నిందితుడు**
**తన వెనుక ఓ రాజకీయ నేత ఉన్నారని కన్ఫెషన్ స్టేట్‌మెంట్‌లో వెల్లడి**
**పెళ్లి పేరుతో స్వేచ్ఛను మోసం చేసి, బెదిరించినట్లు అంగీకారం**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న పూర్ణచందర్ గత రాత్రి పోలీసుల ఎదుట లొంగిపోవడం తెలిసిందే. దాంతో, పోలీసులు నేడు అతడిని జడ్జి ముందు హాజరుపరిచారు. విచారణ జరిపిన న్యాయమూర్తి, పూర్ణచందర్ కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు అతడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. స్వేచ్ఛ, పూర్ణచందర్ వారం రోజుల క్రితం ఇద్దరూ కలిసి అరుణాచలం వెళ్లి, మూడు రోజుల క్రితమే నగరానికి తిరిగి వచ్చినట్టు తెలుస్తోంది. కాగా ఈ వ్యవహారంలో ఓ రాజకీయ నేత ప్రమేయం ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ కేసులో పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. న్యూస్ యాంకర్ గా పనిచేస్తున్న స్వేచ్ఛ.. పూర్ణచందర్ తో కొన్నాళ్లుగా సహజీవనం చేస్తోంది. ఈ క్రమంలో తన నివాసంలో ఫ్యాన్ కు ఉరేసుకుని విగతజీవురాలిగా కనిపించింది. స్వేచ్ఛకు ఓ కుమార్తె ఉంది.

## రాములవారి హుండీ... వైన్స్‌లో గల్లా పెట్టీ... లూటీ చేసిన దొంగలు

ములుగు, జై భీమ్ న్యూస్



ఆదివారం తెల్లవారుజామున ములుగు జిల్లా కేంద్రం లోని మదనపల్లి రోడ్ లొ గల శ్రీ రామాలయం మరియు ములుగు మార్కెట్ లోని రియాన్ష్ వైన్స్ నందు గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. రామాలయంలో హుండీ పగలగొట్టిన దొంగలు అందులో గల దాదాపు 20,000/- రూపాయలు దోచుకున్నారు. అదే విధంగా ములుగు మార్కెట్ రోడ్ లోగల రియాన్ష్ వైన్స్ యొక్క షట్టర్ పగలకొట్టి కౌంటర్ నందు గల 35000/- రూపాయలు దొంగతనం చేసినట్టు వైన్స్ యజమాని పిటిషన్ ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగింది. పై రెండు సంఘటన స్థలాలను ములుగు సీఐ, ఎస్సై పరిశీలించి క్లూస్ సేకరించడం జరిగింది. ములుగు టౌన్ లోని సీసీటీవీ ల ఆధారంగా ఫుటేజ్ లను పరిశీలించి దొంగలను వీలైనంత త్వరగా పట్టుకుంటామని ములుగు ఎస్సై తెలిపిపారు.

# దివ్యాంగ ఆచార్యునిపై దాడులేలా?

**విభాగ అధిపతి రాజీనామాపై వివాదం సృష్టిస్తున్నదెవరు**
**రాజీనామాను ఆమోదింపకుండా రాద్ధాంతాలు సృష్టిస్తున్నారు?**
**ఆచార్య మల్లారెడ్డి కక్ష సాధింపుల్లో మల్లోకోణం ?**
**ఆ నలుగురికి ఉన్నతాధికారులే న్యాయం చేయాలి**
**రాజీనామాను అంగీకరించకపోవడంలో ఆంతర్యం ఏమిటి**

కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్ :

అధికారం అండగా ఉంటే వేధింపులకు బలమైన సహకారం దొరుకుతుంది అనేది కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగ అధిపతి ఆచార్య శ్రీనివాసరావు పెదమళ్ళపై జరుగుతున్న దాడులు స్పష్టంగా వెల్లడిస్తున్నాయని విభాగ పరిశోధకులు తీవ్రంగా మండిపడుతున్నారు.100 శాతం దివ్యాంగుడైన ఆచార్యులపై ఇంతటి కక్ష కొనసాగిస్తున్నది ఎవరు అంటూ విభాగ పరిశోధకులు తెగ విరుచుకుపడుతున్నారు.గతంలో జంతు శాస్త్ర విభాగంలో విభాగ అధిపతిపై విపరీతమైన గొడవ చేయడం జరగడంతో మానసిక వేదనకు గురైన ఆచార్యురాలు తక్షణమే రాజీనామా చేయగా వెంటనే ఆమోదించిన కేయూ అధికారులు ఇదే ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగంలో గత హెడ్ రాజీనామా చేయగా ఒక్కరోజులో ఆమోదించిన కేయూ ఉన్నత అధికారులు ఆచార్య శ్రీనివాసరావు రాజీనామాపై నాన్చుడు ధోరణిని ప్రదర్శిస్తూ వివాదాలు ఎందుకు సృష్టిస్తున్నారని పరిశోధకులు ప్రశ్నిస్తున్నారు.గతంలో ఆచార్య మల్లారెడ్డి తనది కాని డీన్ పదవిని, కంట్రోలర్ పదవిని ఏకకాలంలో కొనసాగించి పలు అక్రమాలకు పాల్పడ్డాడని పరిశోధకులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.అదే తరుణంలో తన డిన్ కాలపు పదవి పూర్తయ్యాక కూడా రిజిస్ట్రార్ గా కొనసాగుతూ ఇంచుమించు కొన్ని నెలలపాటు తనవద్దే డీన్ పదవిని పెట్టుకుని పీహెచ్డీ ప్రవేశాలలో పలురకాల అక్రమాలకు పాల్పడ్డాడని దానిపై విద్యార్థులు పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించారని తెలిపారు.ఆచార్య శ్రీనివాసరావుపై అనేకసార్లు మానసిక దాడులకు రెచ్చగొట్టిన ఆచార్య మల్లారెడ్డి ఆచార్య శ్రీనివాసరావుపై మరో కక్ష సాధింపు కోణాన్ని పరోక్షంగా కొనసాగిస్తున్నాడని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.అందరికీ ఒక నిర్ణయం ఆచార్య శ్రీనివాసరావుకు మరొక నిర్ణయమా అంటూ ఇదంతా దేనికి నిదర్శనమో వీసి,రిజిస్ట్రార్లే తెలుపాలంటున్నారు.ఆ నలుగురు పిడిఎఫ్ పరిశోధకులకు పేపర్ వైస్ వర్క్ లోడ్ కేటాయించాల్సిందేనంటూ విభాగ అధిపతిపై ఒత్తిడి తీసుకొస్తుండడం ఎవరు చేస్తున్న పని అంటూ పరిశోధకులు మందలిస్తున్నారు.నిజానికి వర్క్ లోడ్ సృష్టించి ఆ నలుగురికి న్యాయం చేయాలంటే ఉన్నతాధికారులకు పెద్ద పనా అంటూ సూటిగా ప్రశ్నించారు.పద్ధతి తప్పి ఇవ్వాలంటే తన వల్ల కాదంటూ రెండు పేజీల సారాంశంతో రాజీనామా సమర్పించినప్పటికిని ఇప్పుడే అంగీకరించలేమంటూ ఉన్నదా అధికారులు జాప్యం చేస్తుండడంతో గొడవ మరింత ముదురుతూ విభాగ అధిపతి ఆచార్య శ్రీనివాసరావుపై మానసిక ఆర్థిక చివరకు వ్యక్తిగత దాడులు కూడా జరగబోయే ఆస్కారం ఉందని పరిశోధకులు విభాగాధిపతి కార్యాలయం చుట్టూ దాడులను నియంత్రించేందుకు బిక్కుబిక్కుమంటూ కాపలదారులుగా ఉంటున్నారన్నారు.విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి దివ్యాంగుడైన ఆచార్య శ్రీనివాసరావుపై జరుగుతున్న వేధింపులకు ముగింపు పలకాలని పరిశోధకులు వేడుకుంటున్నారు.రాజీనామాను ఆమోదించాల్సిన అధికారులు ససేమీరా అంటే సరిపోతుందా అంటూ అధికారులను నిలదీస్తున్నారు.మల్లారెడ్డి రూపంలో కేయూ అధికారులు ఆచార్య శ్రీనివాసరావుపై వేధింపులు జరుగుతుండగా మౌనంగా ఉంటూ పట్టింపు లేకుండా ఆచార్య మల్లారెడ్డి ప్రతాపాన్ని ఆచార్య శ్రీనివాసరావు పై కొనసాగిస్తున్నారని పరిశోధకులు వాపోతున్నారు.అధికారులు పెట్టే మానసిక క్షోభ అభ్యర్థులు సృష్టించే భయాందోళనల మధ్య నలిగిపోతున్న దివ్యాంగ ఆచార్యుడైన విభాగ అధిపతి శ్రీనివాసరావుకు న్యాయం ఎప్పుడూ జరుగుతుందంటూ పరిశోధకులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.వేధింపులకు కూడా ఒక హద్దు ఉండాలంటూ అధికారుల తీరు పట్ల మండిపడుతున్నారు.కొంతమంది కచరాగాల్లు చెప్పుతున్న మాటలకు చెవులూపుతూ మన"స్సాక్షిని" చంపుకొని ఆచార్య శ్రీనివాసరావుకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని పరిశోధకులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.ఈ సందర్భంలో కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం నేరుగా విభాగ అధిపతి కార్యాలయంలో వచ్చి ఆచార్య శ్రీనివాసరావుతో చర్చించి సమాధానపరిచే ప్రయత్నం చేసినప్పటికిని తన తల్లి అనారోగ్య దృష్ట్యా ప్రస్తుతం ఉన్న సమయంలో మానసిక వేదనను భరించే ఓపిక తనకు లేదని ఇంచుమించు రెండు నెలలకు తక్కువగా నాలుగు సంవత్సరాలు హెడ్గా కొనసాగానని తన రాజీనామాను ఆమోదించి తనకు న్యాయం చేయాలని తన పరిశోధన విద్యార్థులకు ఎక్కువ సమయం కేటాయిస్తూ నాణ్యమైన పరిశోధన కొనసాగించడంలో సహకరించాలని రిజిస్ట్రార్ కు తెలిపినట్లు పరిశోధకులు పేర్కొన్నారు.ఆచార్య శ్రీనివాసరావు రాజీనామాను కేయూ అధికారులు ఆమోదించి సమస్య పరిష్కారం చేస్తారా లేదంటే ఆచార్య మల్లారెడ్డి కోణంలోని పరోక్ష వేధింపులను కొనసాగిస్తారా వేచి చూడాలంటూ పరిశోధకులు తెలుపుతున్నారు.ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగంలో జరిగిన వివాదం పట్ల ఆచార్య శ్రీనివాసరావును వివరణ కొరకు పలుమార్లు ప్రయత్నించగా తను స్పందించలేదు.ఇదే విషయమై విభాగ పరిశోధకులను కనుక్కోనగా పైన పేర్కొనబడిన అంశాలను వివరించారు.





## భారీగా గుట్కా అంబర్ ప్యాకెట్ల పట్టివేత

నర్సంపేట, జైభీమ్ న్యూస్



మహబూబబాద్ నుండి నర్సంపేట కి ప్రభుత్వ నిషేధిత గుట్కా, అంబర్ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు నర్సంపేట ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి , ఎస్ఐ రవి కుమార్ వారి సిబ్బంది మహబూబబాద్ రోడ్డు సర్వపురం బంక్ వద్ద ఓమ్ని వాన్ నీ పట్టుకోవడం జరిగింది. అట్టి వాహనంలో దాదాపు 2,00,000/- విలువ చేసే ప్రభుత్వ నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకెట్లు పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. రవాణా చేస్తున్న వ్యక్తి కమలాపురం కు చెందిన ముత్తినేని వీరన్నగా గుర్తించారు. అట్టి వాహనంను అదుపులోకి తీసుకొని నర్సంపేట పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది.





# 'హరిహర వీరమల్లు' ట్రైలర్ రిలీజ్ డేట్ ఫిక్స్


పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చారిత్రక చిత్రం 'హరి హర వీరమల్లు' నుంచి అదిరిపోయే అప్డేట్ వచ్చింది. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను జూలై 3న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. భారీ అంచనాల నడుమ తెరకెక్కుతున్న ఈ చిత్రం విడుదల తేదీని కూడా ఖరారు చేసింది. జూలై 24న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. మొఘల్ కాలం నాటి కథాంశంతో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ మునుపెన్నడూ చూడని శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారు. మొఘల్ పాలకుల అధికారాన్ని ధిక్కరించి, ప్రజల పక్షాన నిలిచిన 'వీరమల్లు' అనే బందిపోటు యోధుడి సాహసగాథగా ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును దర్శకుడు ఏఎం జ్యోతికృష్ణ పూర్తి చేశారు. అంతకుముందు, క్రిష్ జాగర్లమూడి ఈ చిత్రానికి దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు ప్రతి ఫ్రేమ్‌ను ఎంతో శ్రద్ధతో తీర్చిదిద్దుతున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి అందించిన సంగీతం ఇప్పటికే పెద్ద విజయం సాధించింది. విడుదలైన నాలుగు పాటలు సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుని సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ఈ భారీ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ కీలక పాత్ర పోషిస్తుండగా, నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్నారు. వీరితో పాటు పలువురు ప్రముఖ నటులు ఈ సినిమాలో భాగమయ్యారు. జ్ఞానశేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, కె.ఎల్. ప్రవీణ్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఏ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ప్రముఖ నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పిస్తున్నారు. ట్రైలర్ విడుదలతో సినిమా ప్రమోషన్లను వేగవంతం చేసి, జూలై 24న అత్యంత భారీ ఎత్తున సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# దిల్ రాజు కాదు... రన్నింగ్ రాజు

టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, అగ్ర నిర్మాత దిల్ రాజుపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆయనకు దిల్ రాజు అనే పేరు కన్నా 'రన్నింగ్ రాజు' అనే పేరే సరిగ్గా సరిపోతుందని అన్నారు. కొత్త ప్రతిభను ప్రోత్సహించేందుకు దిల్ రాజు కొత్తగా 'దిల్ రాజు డ్రీమ్స్' అనే కొత్త వేదిక ప్రారంభిస్తున్న నేపథ్యంలో అనిల్ రావిపూడి స్పందించారు. ఈ మేరకు అనిల్ రావిపూడి ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. దిల్ రాజుతో తన ప్రయాణం పదేళ్లుగా కొనసాగుతోందని గుర్తుచేసుకున్నారు. పటాస్ సినిమా తర్వాత ఆయనతో సుప్రీమ్ సినిమా చేశానని వెల్లడించారు. దిల్ రాజు ఎప్పుడూ ఒకే చోట ఆగరు. నిరంతరం ఏదో ఒక కొత్తదనం కోసం పరిగెడుతూనే ఉంటారు. అందుకే ఆయనకు దిల్ రాజు అని కాకుండా 'రన్నింగ్ రాజు' అని పేరు పెడితే బాగుంటుంది" అని అనిల్ రావిపూడి తనదైన శైలిలో చమత్కరించారు. చిత్ర పరిశ్రమలో అన్ని జానర్ల సినిమాలను ప్రయత్నించే దిల్ రాజు, ఇప్పుడు కొత్త వారికి అవకాశం కల్పించేందుకు 'దిల్ రాజు డ్రీమ్స్' అనే వేదికను ముందుకు తీసుకువస్తున్నారని అనిల్ తెలిపారు. "కొత్త వారి ఐడియాలను గుర్తించి, వారిని ప్రోత్సహించాలనేది దిల్ రాజు గారి మంచి ఆలోచన. ఈ ప్రయత్నం గొప్ప విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అనిల్ రావిపూడి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, దిల్ రాజు డ్రీమ్స్ వెబ్ సైట్ ను ఈ సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభిస్తున్నారు. ఈ కార్యక్రమం హైదరాబాదులోని జేఆర్సీ కన్వెన్షన్ లో జరగనుంది. ఈ వెబ్ సైట్ లాంచింగ్ ఈవెంట్ కు ముఖ్య అతిథిగా యంగ్ హీరో విజయ్ దేవరకొండ హాజరవుతున్నారు.



# రూట్ మార్చిన హీరోయిన్ రష్మిక..



నేషనల్ క్రష్ రష్మిక మందన్న మొన్నటి వరకు పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా ఉంది. అన్నీ బడా చిత్రాలే. అవి కూడా పక్కా మాస్ చిత్రాలు. రణబీర్ కపూర్ సరసన యానిమల్, అల్లు అర్జున్ తో పుష్ప చిత్రాలు, విక్కీ కౌశల్ తో చావా వంటివి చేసి పెద్ద హీరోయిన్‌గా స్థానాన్ని స్థిరపరచుకొంది. తాజాగా బ్లాక్‌బస్టర్ కుబేర సినిమాలో కనిపించింది. ఇవన్నీ రెగ్యులర్ పెద్ద హీరోయిన్లు చేసే మసాలా చిత్రాలే. కానీ ఇప్పుడు ఆమె పెద్ద సినిమాలతో పాటు హీరోయిన్ ఓరియెంటెడ్ చిత్రాలవైపు వెళ్తోంది. ఇప్పటికే ఆమె రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ది గాళ్ ఫ్రెండ్ చిత్రంలో నటించింది. ఇది కూడా పూర్తిగా రష్మిక చుట్టూ తిరిగే చిత్రం. హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీ. త్వరలోనే విడుదల కానుంది. ఆ సినిమా విడుదల కాకముందే ఇప్పుడు మైసా అనే హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీ ఒప్పుకొంది. ఇందులో గోండ్ మహిళగా కనిపించనుంది. అంటే గిరిజన యువతి పాత్ర. ఇది పాన్ ఇండియా లెవెల్లో విడుదల కానున్న హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీ.

# ప్యాలెస్ సెట్‌లో 'ది రాజాసాబ్' క్లైమాక్స్ షూట్..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజాసాబ్' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాను దర్శకుడు మారుతి డైరెక్ట్ చేస్తుండగా హారర్ కామెడీ చిత్రంగా ఈ మూవీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇక ఈ సినిమా నుంచి ఇటీవల రిలీజ్ అయిన టీజర్ ఈ మూవీపై అంచనాలను అమాంతం పెంచేసింది. కాగా, ఈ చిత్రానికి సంబంధించి తాజాగా ఓ అప్డేట్ వినిపిస్తోంది. ఈ చిత్ర షూటింగ్ ఫైనల్ షెడ్యూల్ కోసం సిద్ధమవుతుందని.. ప్యాలెస్ సెట్‌లో ఈ ఫైనల్ షెడ్యూల్ షూటింగ్ జరపనున్నారట. ఈ షెడ్యూల్‌లో చిత్ర క్లైమాక్స్‌ను షూట్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఈ షెడ్యూల్‌ను జూలై మొదటి వారంలో షూట్ చేయాలని వారు ప్లాన్ చేస్తున్నారని తెలిసింది. ఈ సినిమాలో అందాల భామలు నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టి.జి.విశ్వ ప్రసాద్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.

